ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.07.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు అర్జెంటీనా దేశంలో పర్యటిస్తారు.
2. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి, దేశీయంగా స్వదేశీ సోర్సింగ్ ద్వారా లక్ష కోట్లకు పైగా విలువైన పది మూలధన సముపార్జన ప్రతిపాదనలను ఆమోదించింది.
3. దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో రానున్న ఆరు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో భారత్, ఇంగ్లాండ్ జట్ల జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ లో భారత్ తొలి ఇన్నింగ్స్ లో 587 పరుగులు చేసింది.

--------------------

**PM - ARGENTINA**

గ్లోబల్ సౌత్ తో భారత్ సంబంధాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన తన 5 దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా - లాటిన్ అమెరికాలో భారత్ కు కీలక ఆర్థిక భాగస్వామి గాను, G20లో సన్నిహిత సహకార దేశంగానూ ఉంది. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడి, ప్రజల మధ్య సంబంధాలు వంటి అనేక కీలక రంగాలపై దృష్టి సారించి, కొనసాగుతున్న సహకారాన్ని సమీక్షించడానికి ఇరువురు నాయకులు ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

**NSD**

-----------------------

**FUR REV. PM - TRINIDAD AND TOBAGO**

భారతీయులు ట్రినిడాడ్-టొబాగోకు ధైర్యంగా ప్రయాణించారని, భవిష్యత్ పై ఎన్నో ఆశలతో కష్టా, నష్టాలు ఎదుర్కొన్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ట్రినిడాడ్-టొబాగోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మోదీ... వారు కేవలం వలసదారులు మాత్రమే కాదని, కాలానుగుణంగా నాగరికతకు ప్రతినిధులని అన్నారు.

**S/B PM MODI**

ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నిన్న రాత్రి ట్రినిడాడ్ -టొబాగోలోని పోర్ట్ ఆఫ్ స్పెయిన్ చేరుకున్నారు. ట్రినిడాడ్ - టొబాగో ప్రధానమంత్రి కమ్లా పెర్సాద్,, మంత్రివర్గ సభ్యులు విమానాశ్రయంలో నరేంద్ర మోదీకి ఘనంగా స్వాగతం పలికారు. అనేక సంవత్సరాలుగా భారతీయులు పలు రంగాలలో తమ ప్రత్యేకతను చాటుకున్నారనిఅన్నారు. తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

1999 తర్వాత ట్రినిడాడ్ - టొబాగోకు ప్రధానమంత్రి స్థాయిలో జరిగిన తొలి ద్వైపాక్షిక పర్యటన ఇది. రెండు రోజుల పర్యటనలో మోదీ ట్రినిడాడ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగలూ, ప్రధానమంత్రి కమ్లా పెర్సాద్ లతో చర్చలు జరుపుతారు. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య పటిష్టమైన, చారిత్రక సంబంధాలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది.

**NSD**

-----------------------

**RAJNATH-DAC**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి, దేశీయంగా లక్ష కోట్లకు పైగా విలువైన పది మూలధన సముపార్జన ప్రతిపాదనలను ఆమోదించింది. ఆర్మర్డ్ రికవరీ వెహికల్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్, ట్రై-సర్వీసెస్ కోసం ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణుల సేకరణకు ఆమోదం లభించింది. ఈ వాహనాలు  పరికరాల కొనుగోళ్లు అధిక చలనశీలత, సమర్థవంతమైన వాయు

రక్షణ, మెరుగైన సరఫరా గొలుసు నిర్వహణను అందిస్తాయని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇవి సాయుధ దళాల కార్యాచరణ సంసిద్ధతను పెంచుతాయని కూడా తెలిపింది.

**NSD**

----------------------

## AXIOM 4-STUDY

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొలి భారతీయ వ్యోమగామి అయిన భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, కక్ష్య ప్రయోగశాలలో మెదడు-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. ఆక్సియమ్ స్పేస్ మిషన్-4 అంతరిక్ష యాత్రలో భాగమైన శుక్లా, పోలాండ్‌కు చెందిన తోటి వ్యోమగామి స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నివ్స్కీ తో కలిసి కొలంబస్ ప్రయోగశాలలో మెదడు-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌లను అభివృద్ధి చేయడానికి, మెదడు కార్యకలాపాలను రికార్డ్ చేయడానికి నియర్-ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీని ఉపయోగించి అధ్యయనం చేశారని అమెరికా అంతరిక్ష సంస్థ NASA ఒక బ్లాగ్ పోస్ట్ లో పేర్కొంది.

**NSD**

----------------------

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**----------------------**

## AIIMS COVID DEATH

కోవిడ్ వ్యాక్సిన్లకు, ఆకస్మిక గుండె మరణాలకు మధ్య ఎటువంటి సంబంధం లేదని ఢిల్లీ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (AIIMS) తెలిపింది. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఎయిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కరణ్ మదన్ మాట్లాడుతూ, కోవిడ్ వ్యాక్సిన్లు బాగా పనిచేస్తూ, మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. కోవిడ్ మహమ్మారి

సమయంలో, ప్రాణాలను కాపాడంలో ఈ వ్యాక్సిన్లు మాత్రమే దోహదపడ్డాయని అన్నారు. ఎయిమ్స్ ఢిల్లీలోని కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాజీవ్ నారంగ్, ICMR, AIIMS లు చేసిన అధ్యయనం గురించి వివరించారు. ఈ పరిశోధనలో కోవిడ్ వ్యాక్సిన్లు వేయించుకున్న వారికి ఆకస్మిక గుండె మరణం రావడం చాలా తక్కువని రుజువైందన్నారు.

**NSD**

-----------------------

**MANGO PROMOTION - ABU DHABI**

భారత వ్యవసాయ ఉత్పత్తులు, ముఖ్యంగా మామిడి పండ్ల ప్రపంచవ్యాప్త ఉనికిని పెంపొందించే ప్రయత్నాల్లో భాగంగా వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అబుదాబిలో మామిడి పండ్ల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం యుఎఇలోని భారత రాయబార కార్యాలయం, లులు గ్రూప్ సహకారంతో జరిగిన ఇన్-స్టోర్ మామిడి పండుగ 'ఇండియన్ మామిడి మానియా 2025' ఉత్సవం సందర్భంగా జరిగింది. అంతర్జాతీయ వినియోగదారులకు, ముఖ్యంగా యుఎఇ, గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ ప్రవాసులకు భారత్ లోని అత్యుత్తమ మామిడి రకాలను ప్రదర్శించడమే మామిడి పండ్లకు ప్రచారం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**IMD-WEATHER**

దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో రానున్న ఆరు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, పంజాబ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, కర్ణాటక, తెలంగాణ, పశ్చిమ హిమాలయ ప్రాంతం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో అనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో గుజరాత్, కొంకణ్, గోవా తీరాల వెంబడి చేపల వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ మత్స్యకారులకు సూచించింది.

**NSD**

-----------------------

**KHARGE**

తెలంగాణ కాంగ్రెస్ ఈరోజు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ అధ్యక్షుల స్మారకోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల, జిల్లా అధ్యక్షులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పోరేషన్ ఛైర్ పర్సన్ లతో సహా దాదాపు 40 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

**DESK**

-------------------------

**REV. NT CRICKET-IND ENG**

బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో భారత్, ఇంగ్లాండ్ జట్ల జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్ లో భారత్ తొలి ఇన్నింగ్స్ లో 587 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్ మన్ గిల్ 269 పరుగులు చేశాడు. రెండవ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. కాగా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్ 1-0తో ఆధిక్యంలో ఉంది.

**NSD**

-----------------------

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------------------

**PM - TRINIDAD AND TOBAGO**

Prime Minister Narendra Modi has said that the journey of the Indian community in Trinidad and Tobago is about courage. Addressing an Indian community event in Trinidad and Tobago this morning, Mr Modi said their ancestors faced harships with hope and carried Ramayana in their hearts. He said they were not just migrants but messengers of a timeless civilisation.

**PM ON INDIAN COMMUNITY**

Prime Minister reached Port of Spain in Trinidad and Tobago for the second leg of his five-nation tour last night. In a special gesture, Prime Minister was received on his arrival at the airport in Port of Spain by Prime Minister of Trinidad & Tobago Kamla Persad-Bissessar along with members of her Cabinet and several other dignitaries. Prime Minister was accorded a ceremonial Guard of Honour and welcomed with special cultural performances. This is his first visit to the country as Prime Minister and the first bilateral visit at the Prime Ministerial level to Trinidad and Tobago since 1999.

**SHUKLA:: JAIRAJ MP-II**
**04.07.2025**

**PM - ARGENTINA**

In the next leg of his 5-nation visit that aims to reinforce India's engagement with the Global South, Prime Minister Narendra Modi will be visiting Argentina, on the invitation of President Javier Milei. Argentina is a key economic partner for India in Latin America and is a close collaborator in the G20. The engagements on 4th and 5th July will mark the first bilateral visit by an Indian Prime Minister to Argentina in 57 years, making it a historic occasion. The two leaders are scheduled to hold bilateral talks to review ongoing cooperation and explore ways to enhance partnership, focussing on several key areas - including defense, agriculture, mining, oil and gas, renewable energy, trade and investment, and people-to-people ties.

**MANISH SHIVA ZOLE/ARGENTINA/MAIL/0442**

**SJA NP-II 03.07.2025**

**REV. NT CRICKET-IND ENG**

In Cricket, captain Shubman Gill scripted history by becoming the first Indian and Asian captain to score a double hundred in a Test match in

England. He achieved the milestone on Day 2 of the ongoing second Test of Anderson-Tendulkar Trophy at Edgbaston, Birmingham today. Shubman Gill's sensational 269-run knock helped India post a mammoth 587-run total in the first inning against Hosts England. The feat has earned Shubman a place alongside Mansoor Ali Khan Pataudi, Sunil Gavaskar, Sachin Tendulkar and MS Dhoni as captains with double hundreds for India**. In reply, the Hosts were 77 for 3 in their first innings at stumps.**

England currently leads the five-match series 1-0, having secured a five-wicket victory in the opening Test at Headingley, Leeds. <><><>

**SJA/CB/NET/2353 HRS**

**GAURAV EP-I 03.07.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Himachal Pradesh, Uttarakhand, Chhattisgarh, East Rajasthan, Punjab, Goa, Gujarat and Northeast India during the next six days. It has also predicted light to moderate rainfall at many places over Kerala, Lakshadweep, Karnataka, Telangana, western Himalayan region, Coastal Andhra Pradesh and Tamil Nadu during the next seven days. The weather agency has advised fishermen to avoid venturing along and off the Gujarat, Konkan, and Goa coasts during the next five days. <><><>

**DIPENDRA/1948**

**MANGO PROMOTION - ABU DHABI**

Commerce and Industry Ministry has organized a Mango Promotion Programme in Abu Dhabi as part of its ongoing efforts to enhance the global presence of Indian agricultural products, particularly mangoes. The event marked the launch of 'Indian Mango Mania 2025'-a vibrant in-store mango festival held in collaboration with the Embassy of India in the UAE and the Lulu Group. The Ministry said, Mango Promotion Programme aims to showcase India's finest mango varieties to international consumers, especially the large Indian diaspora across the UAE and the Gulf region. Premium Indian mango varieties like Banarasi Langda, Dasheri, Chausa,

Amrapali, Malda, and Mallika have been displayed. India had exported over 12 thousand tonnes of mangoes worth 20 million US dollar to the UAE last year.

**RAJNATH-DAC**

Defence Acquisition Council, under the chairmanship of Defence Minister Rajnath Singh has accorded Acceptance of Necessity for ten capital acquisition proposals amounting to over one lakh crore through indigenous sourcing. The approval was accorded for procurement of Armoured Recovery Vehicles, Electronic Warfare System, Integrated Common Inventory Management System for the Tri-Services and Surface-to-Air Missiles. According to the Defence Ministry, these procurements will provide higher mobility, effective air defence, better supply chain management and augment the operational preparedness of the Armed Forces. The nod was given for procurement of Moored Mines, Mine Counter Measure Vessels, Super Rapid Gun Mount and Submersible Autonomous Vessels. These procurements will enable mitigation of potential risks posed to the Naval and Merchant Vessels.

**AXIOM 4-STUDY**

Indian Air Force Group Captain Shubhanshu Shukla, the first Indian astronaut on the International Space Station, is working to develop a brain-computer interface in the orbital lab. US space agency NASA shared in a blog post that Shukla, who is part of the Axiom Space Mission-4, along with a fellow astronaut Sławosz Uznański-Wiśniewski from Poland partnered together in Columbus laboratory and studied using near-infrared technology to record brain activity for constructing brain-computer interfaces. The experiment called the "Thoughts over Gravity" explored how astronauts can use their brains to control or communicate with computers in space, even in challenging low-gravity conditions. Earlier, Shukla worked in the Destiny laboratory module on ISS to understand how tiny aquatic animals survive numerous harsh climates including microgravity. He also looked at muscle cell stem cultures through a microscope to understand the muscle repair process in weightlessness. Lucknow-born Shukla is on a 14-day scientific expedition on the ISS as part of the Axiom-4 mission, along with three other astronauts from the US, Poland, and Hungary.

**AIIMS COVID DEATH (FOR PARKARMA)**

All India Institute of Medical Sciences (AIIMS) Delhi today said that there is no association found between COVID vaccines and sudden cardiac deaths. Addressing a press conference in New Delhi, Associate Professor of Pulmonary, Critical Care and Sleep Medicine Department in AIIMS Delhi, Dr Karan Madan said, COVID vaccines were effective and played a crucial role in reducing the mortality. He added that during the pandemic, vaccines were the only possible measure to save lives and used on a large number of people, providing a lot of benefits in preventing excess mortality.

Briefing the media, Professor and Head, Department of Cardiology in AIIMS Delhi, Dr Rajiv Narang highlighted the study done by ICMR and AIIMS which found that those who got COVID vaccines were having less risk of sudden cardiac death. He further stated that those who got two doses lowered the odds of unexplained sudden death by 50 percent.

**KHARGE:** All India Congress Committee (AICC) President Mallikarjun Kharge will be the chief guest at the village presidents' commemoration programme being organised by the Telangana Congress at Lal Bahadur Stadium in Hyderabad tomorrow. Addressing the media at Party's headquarters Gandhi Bhavan today, Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud said the event is expected to witness the participation of around 40,000 Congress leaders and workers, including village, mandal, and district presidents, Ministers, MLAs, MPs, and Corporation Chairpersons. Kharge will also address the gathering under the theme Social Justice Samara Bheri and will give key directives to the village-level Congress presidents to strengthen the party at the grassroots.
PN10